# MASTER C.V.V.

***B.R.T.R. Yoga Samacharam No. 5-08***

Editor : ***P.S.R. Sarma***
Associate Editors :
***R. Krishna Murthy, J. Narayana Murthy***

## CONTENTS

ఎడిటోరియల్ ................................................ 2

యోగా సారాంశము ......................................... 3

నిశ్శబ్దము ................................................... 16

యోగ స్కూలు కుంభకోణము .............................. 25

జన్మదిన సమావేశములు, మాచెర్ల......................... 35

పిడుగురాళ్ళ................................................. 36

ఆహ్వానపత్రిక ............................................... 37



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 1

## EDITORIAL

"మీరు నాతో తాదాత్మ్యము (Identification) సాధించటానికి ప్రయత్నించండి. ఆ ఏకత్వము (unity) ఎలా ఉండాలంటే మీరు నేను ఒకటే, అనేది భావనామాత్రముగానే కాక నిత్యానుభవము కావాలి. సాధకులు ఒంటరిగా కాక, కలిసి సాధన చేస్తే స్క్వేర్ వర్కు జరుగుతుంది. అప్పుడు వారందరు కలిసి ఇచ్చే సంకల్పములు తప్పక ఫలితాన్నిస్తాయి" అని మాస్టర్ ఎం.ఎన్.గారు సంభాషణలలో చెప్పినట్లున్నది. నా మీడియములు కనీసం 7గురు కనుక ఆశించిన మేర డెవలప్ అయితే నేను ఒక్క నిముషములో సర్వము పూర్తి చేయగలను అని మాస్టరుగారు అన్నట్లు ఎం.ఎన్.గారు నోట్సులో రాసుకున్నారు. ఇప్పుడు జరుగుతున్న లోటస్ కాంగ్రిగేషన్‌లో కనీసం డెవలప్ అయిన వారు 7గురు అయినా ఉంటే మన సంకల్పములకు బలము కల్గి ఆశించిన ఫలితములు అతిత్వరలో నెరవేరగలవు. కనుక 20/21.9.08 తేదీలలో విజయవాడలో జరుగు సమావేశములలో సాధకులు విరివిగా పాల్గొని మాస్టరు గారి ప్రయత్నమునకు ఊతమివ్వ వలసినదిగా విజ్ఞప్తి.

**- ఎడిటరు**

# యోగ సారాంశము

**- ఆర్. కృష్ణమూర్తి**

ఇటీవల యోగమిత్రులు కొన్ని ప్రశ్నలను సంధిస్తున్నారు. "మన యోగము ఎంతవరకు వచ్చింది? జరుగవలసిన కార్యక్రమములో ఎంత మేర పూర్తి ఐనది? ఇంకా ఎంత ఉన్నది? కార్యక్రమము త్వరలో పూర్తియగుటకు మనమేమి చేయాలి?" ఈ ప్రశ్నలు అడగటం చాలా సులభమే కాని, జవాబు చెప్పటం మాత్రము చాల కష్టము. బహుశ అసాధ్యమేమో? కొంతమందికి 'సైట్' ఉంటుంది. వ్యక్తుల విషయములో వారు భవిష్యత్తును చెప్పకలిగి యుండవచ్చును. కాని ఈ ప్రశ్నలు, ఆదిపరబ్రహ్మమే మాస్టర్ సి.వి.వి.గా భూమిపై అవతరించి సర్వమానవులకు యిహము నందే ముక్తి కల్పించటానికి, స్థాపించిన మహా యోగమునకు విశ్వము మొత్తానికి సంబంధించినవి. కార్యక్రమమును నడుపుచున్నది మాస్టర్‌గారు. వారు పరబ్రహ్మమని అంగీకరించని వారుండరు. కనుక ఈ ప్రయోగము తప్పక ఫలిస్తుంది. ఎప్పుడు? 20-6-21 తేదీన మాస్టర్ యం.టి.ఎ. గారు, మాస్టర్‌గారికి ఇచ్చిన సందేశ మిట్లున్నది. "ఇక ముందు యోగ కార్యక్రమము, ఎలా ఉండేది నాకు కూడా అంతుబట్టటం లేదు." ఐతే 'వ్యూ' (ఆది సంకల్పము) తన చర్యల ద్వారా ఈ విషయము తెలియచేస్తుంది. కేంద్రము నుండి స్వరూపానికి (సెల్ఫ్ ఫిగర్) ప్రసారం (రేడియేట్) చేయటానికి అన్ని వైపులకు ఎలా



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 2

వర్కు చేయాలా అని ప్రయత్నం చేస్తున్నది. ఒకటి ఒకటిని చూడాలి. (One should see one). "The future working couldnot be traced even by me. The 'view' must reveal by its own action. It is still trying how to act from centre to radiation all sides to the self figure. One should see the one. No further advice is necessary but be calm and patient for some time as you once was in the beginning, till it works at its own accord."

యం.టి.ఏ. గారే అలా చెప్పినారంటే మనమెంత మాత్రులము. ఒక విధంగా ఇది నూతన సృష్టి రహస్యము. కనుక ఏ సాధకుడైనా,ఎంతగా డెవలప్ అయినా ఈ ప్రశ్నలకు జవాబివ్వటం అసాధ్యము. యోగసిద్ధి విషయము మాస్టర్ గారే చూచుకుంటారు. పరిమితమైన తెలివితేటలు గల మనము దివ్య రహస్యములను (Divine Secrets) తెలిసికొనలేము. మనమింకొక విషయము గమనించాలి. ఈ యోగము పూర్తిగా మానవులకు మాత్రమే సంబంధించినది కాదు. సృష్టి మొత్తానికి అనగా విశ్వాంతరాళము, ఖగోళచక్రము, భూమి, భూమి పైగల మానవులు. ఇలా అనేకములకు చెందినది. యోగసిద్ధి త్వరగా జరగాలంటే వీటన్నింటిలోను అనేక మార్పులు జరిగి పూర్ణస్థితికి (ఏ లోపములు లేని స్థితికి) చేరాలి. నిరంతరము 'మార్పు' (ఛేంజ్) సహజ గుణంగా గల ఈ సృష్టి అంతా మార్పు చెందని దివ్యస్థితికి చేరవలసియున్నది. ఈ క్రమములో ఏ ఒక్క మానవుడు (సాధకుడు) ఐనా పూర్ణత్వము సాధించకలిగితే మిగతా కార్యక్రమమునంతా, అతడు తన సంకల్పసిద్ధి వలన త్వరలో

జరుగునట్లు చేయగల సామర్థ్యము కలిగి ఉంటాడు. సృష్టి ముందుకు సాగిపోవుచున్నది. కాలము, ఆకాశము (స్పేస్) పరిణామము (ఎవల్యూషన్), మార్పు చెందుతూ పురోగమిస్తున్నది. ఈ విధానములో కోటానుకోట్ల సంవత్సరముల తరువాత ప్రస్తుత మానవుడు, దివ్య మానవుడుగా రూపొందకలడు. మాస్టర్‌గారి ప్రయోగము. అనంతమైన ఈ కాలమును కుదించి (Condensation) (లేక కాలమునకు హైస్పీడ్ ఇచ్చి) ఆ దివ్యమానవుడు, అతి తక్కువ కాలములో ఆవిర్భవించునట్లు చేయటమే.

ముందు ప్లానెటరీస్ విషయము తీసికొందాము. మాస్టర్ గారు గ్రహములను స్వాధీన పరచుకొని, అవి ప్రస్తుత సృష్టి విధానములో నిర్వహించు బాధ్యతలకు తోడు, మన నూతన యోగ కార్యక్రమములో కూడా పాలుపంచుకొనునట్లు చేసిరి. ఆదికి మాస్టర్‌గారికి (స్థూలముగా నున్నపుడు) జరిగిన ఒప్పందము ప్రకారము, డైరెక్ట్ లైన్ ఫోర్సు ఆది నుండి మానవునకు చేరి, గ్రహములకు చేరగా, ఆ గ్రహములు దానిని భూమికి, మానవులకు అందించి దానిని లోపరహితమైన శాశ్వత స్థితికి మారుస్తుంది. దీనినే ప్లానెటరి లీడింగ్ అందురు. ఈ ప్లానెటరి లీడింగ్ 26-7-1918న ప్రారంభమయ్యింది. ఇందు కొరకే ప్లానెటరి రెగ్యులేషన్స్, శని బోరింగ్ ప్రిన్సిపుల్స్ ప్లానెటరి లీడింగ్ – కోర్సులు వచ్చినవి. గురు లీడింగ్ ప్రార్థన ఇట్లున్నది. "Fixed Kundalini leading Breadth springs" ప్లానెటరి



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 3

లీడింగ్ గ్రహములకు, భూమికి భూమిపై నున్న మానవులకు సంబంధించినది. 13 ప్లానెటరి ఫోర్సెస్‌లో భూమి ఒకటి. మన యోగము పూర్తియగు లోపల గ్రహములు వాటి వాటి స్వభావమును శక్తిని భూమికి సంక్రమింప చేయవలసి యున్నది. మాస్టర్స్ నోట్స్‌లో ఈ పనిని శని, కుజుడు, బృహస్పతి (గురుడు) ఇప్పటికే పూర్తి చేసినవని ఇంకా భూమికి మరొక వైపున నున్న, శుక్ర, బుధ, సూర్య గ్రహములు కూడా తమ పని పూర్తి చేయవలసి యున్నదని ఉన్నది. దీనినే Accumulation of Planets by the Earth అని చెప్పినారు. మాస్టర్స్ నోట్స్ – 10.11.1919. "The creation of the earth principles is The pressure given by the Sun is retorted by the Saturn and the earth is formed accumulating within itself Guru, Mars and Saturn. The rest of the planets, Sun, Budha and Venus are of wanting in its accumulation". ఆ తరువాతనే భూమి నిర్మాణము (moulding) పూర్తి అవుతుంది. ప్రస్తుతం భూమి నిర్మాణము. సంపూర్ణముగా లేదు. దానిలో చాల లోపములున్నవి. ఇవన్నీ సవరింపబడినపుడే అది పూర్ణస్థితిని (perfect state) పొందగలదు.

1) పైన చెప్పినట్లు, వీనస్ (శుక్ర) బుధ, సూర్య గ్రహములను (వాని శక్తిని) భూమి గ్రహించాలి (absorb) చేయాలి.

2) ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్ అనే కోర్సులో 82 ప్రేయర్స్ ఉన్నవి. ఈ ప్రిన్సిపుల్స్ అన్ని భూమిలో వర్కవుటు కావాలి. ఈ

కోర్సును కాన్ఫరెన్స్‌లలోను, ఇతర సమయములలోను సాధకులు చేయటం మంచిది.

3) 6.3.21 తేదీన, మాస్టర్‌గారు మీడియములచే భూమి రక్షణ కొరకు, 'హారన్ కవర్' రెగ్యులేషన్స్ అనే కోర్సు చేయించారు. మన యోగ లైన్‌లో విడుదలగు ఫోర్స్‌ను తట్టుకొనుటకు రక్షణ కవచము ఏర్పడుటకు 'హారన్ కవర్ రెగ్యులేషన్స్' చేయించారు. ఈకోర్సు రెగ్యులేషన్స్, భూమిలో పూర్తిగా వర్కు చేయాలి.

**మాస్టర్స్ డైరి 6.3.21 :**

'This earth is not in a state to bear the high pressure of the line of work and so it takes it's own time to recoup it. A kind of Belt has been formed covering the whole top, bottom and the converging pressures should reach the earth which will be completed in 45 days".

4) ఒలిడియర్, ఆక్సిడియర్ ప్రిన్సిపుల్స్ వర్కవుట్ కావాలి.

5) భూమిపైన వర్కు చేసే అన్ని రకములైన ప్రెషర్స్ (ఒత్తిడులు) ఎడ్జస్ట్ కావాలి. ఉదా : 1) క్విల్స్ ప్రెషర్, 2) డ్రిల్ ప్రెషర్, 3) డ్రింక్స్ డ్రీమ్ సైడ్ ప్రెషర్, 4) ట్రిపుల్ పాయింట్ ప్రెషర్, 5) ప్లానెటరి ప్రెషర్, 6) కన్వర్జింగ్ ఓవల్ ప్రెషర్. భూమి అక్షము ఒక ట్యూబు అనుకుంటే ఆ ట్యూబులో అడుగు భాగం, పై భాగం ఈ రెంటిలో ప్రెషర్, వేడిమి ఒకేలాగ లేదు.

6) భూగోళానికి ప్రస్తుతం ఒక నిర్దిష్టమైన కేంద్రము లేదు. కేంద్రము ఏర్పడి, భూమి అక్షము కేంద్రము గుండా పోయినపుడు భూమి అక్షము నిట్టనిలువుగా ఉంటుంది.



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 4

7) భూమి అక్షము వర్టికల్‌కు $23^{1}/_{2}{}^{0}$ డిగ్రీలు ఏటవాలుగా నున్నది. ఈ వంపు సవరింపబడాలి. అప్పుడు అక్షము కేంద్రము గుండా పోయి ఉత్తర దక్షిణ ధృవములను తాకాలి.

8) భూగోళము ఖచ్చితంగా గోళాకారంగా లేదు. పైన క్రింద గట్టిగా అణచినట్లున్నది. ధృవముల మధ్య దూరము భూమధ్య రేఖ (గోళము గుండా పోవునది) సమానముగా లేవు.

9) యోగ కార్యక్రమము స్పీడ్ అందుకొనే కొలది భూమి తన చుట్టూ తాను తిరుగు వేగము, సూర్యుని చుట్టు తిరుగు వేగము, తదనుకూలంగా మార్పు చెందాలి.

10) భూమి సూర్యుని చుట్టు తిరుగు కక్ష్యలో కూడ మార్పు రావాలి.

పైన చెప్పబడినవి మనకు తెలిసినంతవరకు మాత్రమే. ఇంకా మన న్యూ డైరెక్ట్ లైన్ ప్రిన్సిపుల్స్ ప్రకారం ఇంకా చాలా మార్పులు చేర్పులు జరిగి భూమి అన్ని విధముల పర్‌ఫెక్ట్ స్టేట్‌కు (లోపరహితమైన స్థితికి) చేరాలి. ఆ స్థితిలో భూమికి స్థిరత్వము (stability) ఏర్పడుతుంది. భూమి స్థిరముగా నుండి, భూమి చుట్టూ గ్రహములు తిరుగును. భూమికి ఈ స్థితి చేకూరినపుడే యోగసిద్ధికి అవకాశము. సత్యస్వరూపములు (ప్యూర్ మెర్రిలైఫ్ రూపములు) భూమిపై స్థిరపడేది అప్పుడే.

మానవునిలో కుండలిని వెన్నెముక అడుగుభాగమున, షుమారుగా శరీరము మధ్య ఉన్నది. ఇట్లే విశ్వానికి కూడ కుండలిని ఉన్నది. అదే మన భూమి. 'Fixed Kundalini lead-

ing Breadth springs' అనే ప్రేయర్ ఈ అంశమును తెలియ చేయుచున్నదని నా అభిప్రాయము. విశ్వ కుండలిని పర్‌ఫెక్ట్ స్థితికి చేరితే మాస్టర్స్ వ్యూ ప్రకారము విశ్వము కూడ ఆ స్థితిని పొందగలదు.

మానవుడు విశ్వానికి ప్రతిరూపము. విశ్వములో నున్నవన్నీ కూడా మానవునిలో సూక్ష్మ స్థితిలో నున్నవి. ఉదా : 1) 7 ప్లేనులు, విశ్వములోను మానవునిలోను ఉన్నవి. 2) గ్రహములు : హృదయస్థానము – సూర్యుడు, శుక్రుడు, శ్వాసకోశము – శనిగ్రహము, పొట్ట – చంద్రుడు. ఇలా అన్ని గ్రహములకు మన శరీరములో స్థానములున్నవి.

3) లగ్నస్థానములు – హృదయము – మేషము; సింహము – మెడ – వృషభం ; ఊపిరితిత్తులు – కర్కాటకము, పొట్ట – కన్య, ప్రేవులు – తుల, మోకాళ్ళు – మకరము, పాదములు – మీనము.

4) విశ్వములో మేజర్ ట్రిపుల్, మైనర్ ట్రిపుల్ ఉన్నవి. దీనికి భూమి – కుండలి స్థానము.

మానవునిలో కూడ వెన్నెముక అడుగు భాగమున ద్విపతి కుండలిని హితుస్థానము వద్ద – మైనర్ ట్రిపుల్ కుండలిని సహస్రారము వద్ద – మేజర్ ట్రిపుల్ – కుండలిని ఉన్నవి. *(కుండలిని గురించి భిన్నాభిప్రాయములున్నవి. పూజ్యులు ఎస్.నారాయణ అయ్యర్ గారి రచించిన చిన్న పుస్తకము "The New Yoga" లో Major Trifore ($K_3$) సహస్ర హారము*



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 5

*వద్దనున్నదని చెప్పబడినది. ఇతరత్రా మాస్టర్ గారి థియరి నోట్సులోను, "సత్యయోగము"లోను $K_3$ హితు వద్దనున్నదని, మానవుని శరీరములో కుండలినికి మూడు స్థానములున్నవని, అధో కుండలిని, వెన్నెముక అడుగు భాగమున, ఊర్ధ్వ కుండలిని, హితువద్ద ఉన్నదని తెలిపినారు. మూడవ కుండలిని (మధ్య కుండలిని) స్థానము ఎక్కడ ఉన్నదో ఎవ్వరును వివరించలేదు.)* కనుక యోగసిద్ధి జరగాలంటే మానవునిలో రెక్టిఫికేషన్, మాడిఫికేషన్ ప్యూరిఫికేషన్ జరిగి, అన్ని మార్పులు జరిగిన తరువాత ప్యూర్ మెర్రిలైఫ్ రూపమును పొందగలదు. యోగము సిద్ధించటమనేది ఒక్క మానవుని విషయములోనే కాక, భూమి, విశ్వములలో కూడా అనేక మార్పులు జరిగి పర్‌ఫెక్ట్ (పరిపూర్ణ స్థితికి) వచ్చిన తరువాతనే జరుగును. భూమిలో ఏఏ మార్పులు జరిగితే లోపరహితమైన స్థితికి చేరగలదో పైన చెప్పబడినది.

సాధకుని (మానవుని) విషయంలో కూడా చాలా చాలా మార్పులు, సవరణలు, చేర్పులు జరగలవలసి యున్నవి. ఇప్పుడున్న పాంచభౌతిక కాయానికి అన్ని లోపములే, జరామరణములు, కష్టసుఖాలు, శీతోష్ణముల బాధ, నిరంతరము మార్పు చెందే గుణము, పూర్ణ స్వాతంత్ర్యము లేకపోవుట అనగా వాని మనుగడకై గాలి, నీరు, ఆహారము మొదలగు వాటిపై ఆధారపడుట ఆయుర్దాయము తీరునంతవరకు ప్రాణశక్తికై గ్రహములపై ఆధారపడి యుండుట, జననమరణ చక్ర భ్రమణములో దిక్కుతోచక పరిభ్రమించుట, ఇత్యాదులు

సక్రమమైన యోగసాధన వలన, ఈ లోపములన్నియు సవరింపబడి, నూతన శరీర నిర్మాణము జరిగి, పూర్ణ స్వాతంత్ర్యము కల దివ్యమానవునిగా మారగలడు. ఈ స్థితిని చేరటానికి ముందు ఈ క్రింది ముఖ్యమైన మార్పులు జరగవలసి యున్నది.

1) అనేక జన్మలకు సంబంధించిన కర్మానుభవమును ఈ జన్మలోనే పూర్తికావలసి యున్నది. కష్టసుఖములు ఎక్కువగానే ఉంటాయి.

2) శరీర నిర్మాణములో చాలా మార్పులు జరగాలి.

1) పరిపూర్ణమైన వెన్నెముక ఏర్పడాలి.

2) అది బోర్ చేయబడటం వల్ల సుషుమ్న ఏర్పడాలి.

3) ఇడపింగళనాడులు – ఇవి కూడా సంస్కరింపబడాలి.

4) విశుద్ధ చక్రము వద్ద నున్న హితు బోరింగ్ జరగాలి.

5) హితు, పినియల్ గ్రంథి, పిట్యుటరి, ఇన్నర్ లోటస్ సహస్ర హార – వీటన్నింటిలో మార్పులు జరగాలి.

6) అనేక నూతన గ్రంథులు, నూతన కేంద్రములు ఏర్పాటు కావాలి.

7) షట్చక్రములలో మార్పులు జరగాలి.

8) కుండలినిలో బోర్ చేయబడాలి. ఇంతవకు ట్రిక్ సెంటరుగా నున్న కండలినిలో మాస్టర్స్ వ్యూ నింపబడి, ట్రూత్ సెంటర్ ఏర్పడాలి. అప్పుడు కుండలిని మాస్టర్స్ 'వ్యూ'ను అనగా నూతన శరీర నిర్మాణమును, శరీరములో అందుకు కావలసిన



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 6

ఏర్పాట్లను జరుపుతుంది. సాధకునికి బ్రహ్మజ్ఞానాన్ని అందిస్తుంది. సుషుమ్న ద్వారా సహస్రహారము వరకు పయనించి, అచ్చట పరమాత్మతో సంయోగము చెందటం వల్ల జీవుడు పూర్ణత్వము నొంద కలడు. అమృతత్వను పొందగలడు. ప్రకృతి (కుండలిని) పురుషుల కలయిక వలననే పూర్ణత్వం సాధ్యము.

9) మహా పరనిర్వాణ పైన 8వ సెంటర్ ఏర్పడి, దాని యాక్టివిటి బ్రహ్మ రంధ్రము గుండా క్రిందికి దిగి జరుగవలసిన మార్పులను జరుపును.

10) బ్రహ్మ రంధ్రము ప్రక్కన హిడెన్స్ సెంటరు ఉన్నది. అది ప్రక్కన ఉండటం వల్ల పైనుండి వచ్చు యాక్టివిటి నేరుగా (ఋజు మార్గములో) శరీరము లోనికి ప్రవేశించుటకు అవరోధముగా నున్నది.

ఈ సెంటరు ప్రక్కకు జరిగి, సూటి మార్గములోనికి వచ్చిన యాక్టివిటి నేరుగా క్రందికి ప్రసరించుటకు వీలు కలుగును.

11) ఒలిడియర్ – 3లో చివర భాగము – 'సెంటర్ వర్టికల్ లెవెల్స్ మీట్ సెంటర్స్' అని ఉన్నది. ఈ వర్కింగ్ మనలో జరిగినపుడు – మూలాధారము నుండి మూలక పాలము వకు సూటి మార్గ మేర్పడును. క్రింద నుండి పైకి జరుగు కుండలిని యాక్టివిటి గాని పైనుండి క్రిందికి దిగు పరమాత్మిక్ యాక్టివిటి గాని ఒక చివర నుండి మరొక చివరదాకా సూటిగా పనిచేయుటకు అవకాశము కలుగును.

12) ఆజ్ఞ చక్రము నుండి సహస్ర హారకు, సహస్రహార నుండి మూలకపాల బ్రహ్మరంధ్రము వరకు ఇప్పుడు కనెక్షన్ లేదు. అవి ఏర్పడాలి.

విశ్వములో కూడా అనేక మార్పులు జరుగవలెను. ప్రస్తుతం పరిణామ ప్రక్రియ లేక సృష్టి కార్యక్రమము 4వ బ్రహ్మాండములోని బుద్ధిక్ ప్లేనులోని 100 చతురస్రములలో, 6వ చతురస్రము (స్క్వేర్) నుండి జరుగుచున్నది. దీనిని నడిపించునది "గుడ్ డోమ్". ఈ గుడ్ డోమ్ యాక్టివిటి ఒక్కొక్క ప్లేనును, ప్యూరిఫై చేసుకుంటూ మెంటల్, యాస్ట్రల్, ఈథరిక్, ఆ తరువాత భూమికి దిగివచ్చినపుడే యోగసిద్ధి.

ఇట్లే రాశిచక్రములో ఇంకొక Home (రాశి) యేర్పడి రాశిచక్రము $400^0$ కలదిగా విస్తరించవలెను.

ఇది సూక్ష్మముగా మన యోగ కార్యక్రమము. అయితే యోగము పూర్తియగుటకు మనమేదైనా చేయగలమా? మాస్టర్ గారు మనము 13 రకములైన తప్పులను చేయకూడదన్నారు. అందులో ఐదవది "మన చేతలతో పూర్ణత్వము కొరకు ప్రయత్నించుట" అనగా మనము స్వప్రయత్నముచే యోగసిద్ధిని సాధించుట. ఇది మన వలన జరిగేది కాదు. మాస్టర్‌గారే అంతా నిర్వహిస్తారు. మనము నిమిత్తమాత్రులము. ఐనను మన డెవలప్‌మెంట్ కొరకు, తద్వారా, యోగ కార్యక్రమము త్వరగా పూర్తియగుటకు మన కర్తవ్యముగా ఇలా చేయవచ్చును.

1) మాస్టర్‌గారు చెప్పిన విధానములో యోగసాధన సక్రమముగా చేయుట. ఉదా॥ ఉభయ సంధ్యలలో సరిగా 6 గం॥లకు జనరల్ ప్రేయర్ 45 ని॥లు చేయుట.



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 7

2) వారు సూచించిన విధానములో మాస్టర్‌గారి నామము ప్రిపరేటరీ కోర్సులు, టి కోర్సు మొదలగు కోర్సులను ప్రతి సాధకుడు పూర్తి చేయవలెను. (మాస్టర్స్ డైరి 30-5-1915).

3) 12,000 మాస్టర్స్ ఓన్, ఎడ్జస్ట్‌మెంట్స్ పూర్తి చేయుట.

4) ఎర్త్ మోల్డింగ్ ప్రిన్సిపుల్స్, ఇంకను భూమిలో జరుగవలసిన మార్పులు త్వరగా జరగాలని ప్రార్థించుట (ఇన్‌వొకేషన్).

5) మాస్టర్‌గారిని పరబ్రహ్మమని నమ్మి వారి యందు సంపూర్ణమైన, భక్తి, విశ్వాసములు కలిగి, వారు మనలను ఉద్ధరించెదరని, వారితో సమానులుగా మనలను చేయుదురనే నమ్మకముతో యోగసాధన కొనసాగించుట.

6) సాధ్యమైనంతవరకు కాన్ఫరెన్సలలో పాల్గొనుట. అవి ప్రతి సెంటర్‌లో ప్రత్యేక సమయములలో జరుగునని కావచ్చు. (మే, డిశంబరు, మార్చి, ఆగస్టు) లేదా గత 8 సంవత్సరములుగా వార్షికముగా జరుగు లోటస్ కాంగ్రిగేషన్స్ కావచ్చు. అనేకమంది కలిసి ప్రార్థనలు చేసికొనుట వలన, బ్రహ్మాండమైన ఎనర్జి రిలీజవుతుంది. అది సాధకుల డెవలప్‌మెంట్ కొరకే కాక, విశ్వములో భూమిలో జరుగవలసిన మార్పులకు కూడ దోహదము చేస్తుంది.

7) ఒంగోలు మాస్టర్‌గారు (శ్రీ యం.యస్.)గారు వారి అనుయాయులచే ఈ ప్రార్థన చేయించేవారు. "ప్లీజ్ ఎనేబుల్ మి టు సీ మాస్టర్ టు నో వాట్ ప్లేస్ ఈజ్ గివెన్ టుమి".

దీని అర్థము స్వామీ నాకు విధించబడిన ధర్మము (డ్యూటి) ఏదో తెలిసికొనుటకు మాస్టర్ గారిని చూచు, భాగ్యము కలిగించండి" అంటే మనము బాగా డెవలప్ అయి, ఇండిపెండెంట్ డైనమోగా తయారైతే (మాస్టర్ గారి గ్రేస్ కరుణ, శక్తి లేక ఫ్లోను బాగా రిసీవ్ చేసికొనుట, దానిని కంటెయిన్ చేసికొనుట (నిబ్బరించుకొనుట) దానిని అవసరమైనపుడెల్లా ఇతరులకు డిస్ట్రిబ్యూషన్ చేయు అర్హతను పొందితే మాస్టర్గారు అట్టివారిని వారి ఎరుకతోనో లేక తెలియకుండగనో యోగ కార్యక్రమములో వినియోగించు కొందురని భావము. ఒ.ఎమ్. (ఒంగోలు మాస్టర్గారు) ఈ క్రింది ప్రార్థనను సాధకులచే ఒక కోర్సుగా చేయించినారు. మనము కూడా దీనిని ప్రతిరోజు కాని, లేక తరచుగా కాని చేయటం మంచిది.

"లార్డ్, న్యూ మోడల్ డెవలప్మెంట్స్, ఎడ్జస్ట్మెంట్స్ ఎడ్జస్ట్, ఇన్ క్రియేషన్, ఇన్ మేన్, ఇన్ ఎర్త్, వరల్డ్ అండ్ కాస్మిక్ సిస్టమ్స్, అండర్ దై గైడెన్స్ అండ్ ప్లీజ్ ఫిట్ అప్ అండ్ ఫిక్స్ అప్ అజ్ టు సి వీ ఇన్ వీ, ఇన్ సేఫెస్ట్ అండ్ బెస్ట్ రూట్."

"Lord, New Model developments, adjustments adjust, in creation, in Man, in Earth, World and Cosmic systems under thy guidance and please fit up and fix up us to see we in we in safest and best route.

Master Namaskaram



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 8



## నిశ్శబ్దము

కొన్ని పదార్థములకు కొన్ని ప్లేన్స్లో, ముఖ్యముగా గ్రహ మండలము క్రిందనున్న ప్లేన్సులో, రూపముంటుంది. గ్రహ మండలమునకు పైన గల ప్లేన్స్లో అంతా రూపరహితమే. ఈ లెవెల్స్లోని శక్తికి రూపము లేదు కనుక మనము వానిని గురించి ధ్యానము చేయాలి. (Meditation) అయితే ఇలా చేయటం ఒక ప్రేయర్, ఒక ఇన్వొకేషన్ (సంకల్ప పూర్వక ప్రార్థన) ద్వారా కాదు. నిశ్శబ్దముగా కళ్లు మూసుకొని రూపరహితమైన శక్తిని గురించి ధ్యానించాలి. "నేను నిత్యుడిని నా శిరోపరితలము (టాప్) శాశ్వతము. నా అధోభాగము (బాటమ్) శాశ్వతము. నేను ఆపాదమస్తకము నిత్యము శాశ్వతము. అలా శాశ్వతుడైన వ్యక్తి ఎలా ఉంటాడు? ఆలోచించండి. వూహించండి. ఇక్కడ భూమిపై స్వామి (మాస్టర్) పైన ఆరిజిన్ (వన్ పాయింట్) కలసి పని చేస్తున్నారు. మీరంతా ఈ మహావృత్తానికి వ్యాసార్థముల వంటివారు. మాస్టర్గారు శరీరము వదలిన తరువాత ఇక్కడ భూమిపై, వారికి బదులుగా (ఇదివరలో ఒక్కరిగానే పనిచేసిన స్వామివారు) అనేక మీడియముల రూపములో యోగ కార్యక్రమము నిర్వహించుచున్నారు. మీడియములంతా సమానులే. వారిలో ఎక్కువ తక్కువలు లేవు. నేను (మాస్టర్ యం. యన్.) స్వామి, ఒక్కరే. వారు నన్ను (యం.యన్), వారి

స్థానములో పనిచేయుటకు ఎన్నుకొనినందున మేమిరువురము ఒక్కటే.

.............

నిప్పులపై నడవటాన్ని గురించి యోగసాధకులుగా మీరెప్పుడైనా ఆలోచించారా? అలా నడిస్తే ఏమౌతుందో అని భయం. ఆదుర్దా తప్ప ఏమి కాదు. అపాయము జరుగదు. కొందరు సాధకులకు ఈ అనుభవం (ఎక్స్‌పీరియన్స్) వచ్చింది. అంటే బాగా డెవలప్ అయిన యోగసాధకులు ఏదైనా సాధించకలరు. భగవద్గీతకును వ్యాఖ్యానము చేయటం కూడా సాధ్యమే. కాని అట్టివారు ఇంకా తయారు కాలేదు. తిరిగి ఇందాక చెప్పిన విషయమును కొనసాగిద్దాము. టాప్ (శిఖరము) నుండి క్రిందనున్న కె (కుండలిని) ఎంతమేర కరుణను గ్రహించలకలదో దానికి తగ్గట్లు 'కె' వర్కింగు చూపును. మాస్టర్ యం.యన్. గారు ఇలా చెప్పినారు. యోగస్కూలు 1910లో ప్రారంభ మయింది. 1913 వరకు మాస్టర్ గారు మదర్‌ను ట్రాన్సులో నుంచి, వారి నుండి వచ్చిన ట్రాన్స్ నోట్స్‌ను తనకు భౌతికంగా కలిగిన అనుభవములతో (ఎక్స్‌పీరియన్స్)తో సరిచూచు కునేవారు అనగా జరుగవలసిన వర్కింగ్ తనలో జరిగిన వర్కింగ్ సరిపోయినట్లుగా గమనించటం జరిగింది. సృష్టికి ప్రారంభములో బయల్వెడలిన 'ఎ' అనే అణువు స్వభావము 'ప్యూర్‌లవ్' సృష్టికి స్థితికి కూడ ఈ ప్యూర్‌లవ్ మూలము. ఈ యోగములో మన ప్రయత్నమంతా ఆ ప్యూర్‌లవ్ స్థితికి చేరటమే.



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 9

ఆ స్థితిని నేను చేరుకున్నాను. మీరు కూడా ఆ స్థితిని అర్థం చేసికోటానికి, అనుభూతిని పొందటానికి మిమ్ములను సిద్ధపరచాలనే నా ప్రయత్నం. పూర్ణత్వములోనే ప్యూర్‌లవ్ వర్కు చేస్తుంది. కనుక నావంతుగా ప్యూర్‌లవ్ సగభాగము (హాఫ్‌కప్) మీకు అందిస్తాను. మీరు కూడా సహకరించి మిగిలిన హాఫ్‌కప్ అందిస్తే ప్యూర్‌లవ్ అనేది సంపూర్ణమవుతుంది. ప్యూర్‌లవ్ అనే ఇంగ్లీషు పదానికి సమానార్థకమైన తెలుగు పదము లేదు. మనమంతా జ్ఞానము, ప్రాణశక్తి (Light and Love). వీనిని కేంద్రములుగా మార్చాలి. ఈ ప్రయత్నములో మనలోని చెడు తొలగిపోయేటప్పుడు బాగా వేడి చేస్తుంది. ఈ బహిష్కరణ స్వేదము మూత్రము మలము – ఇలా ఏదో ఒక రూపంలో బయటికి నెట్టివేయబడుతుంది. మనము ఏసుక్రీస్తుగా మారాలి అంటే కరుణ, దయ, ప్రేమ అనే సుగుణములను అలవరచు కోవాలి.

నిద్రపోయే ముందు ప్రశాంతంగా పక్కపై కూర్చొని ఈ విషయమును గురించి మనసు కేంద్రీకరించి ఆలోచించండి. (ధ్యానము చేయండి). పైన చెప్పబడిన సుగుణములను నిత్య జీవితములో అమలు పరచటానికి మనఃపూర్వకంగా ప్రయత్నిం చండి. ప్రతిరోజు రాత్రి నిద్రించే ముందు, ఆ రోజు నీవు ఏఏ పనులు చేశావో, అవి ఎంతవరకు ప్యూర్‌లవ్ ప్రిన్సిపులుకు అనుగుణంగా ఉన్నవో, ఆత్మ పరిశీలన చేసికొనండి. ఒకవేళ, ఏమైన లోపాలు గమనిస్తే కనీసం ఇకముందు అట్టి తప్పిదములు

చేయకుండా, అందరి ఎడ ప్రేమ సమభావము పెంపొందించు కొనుటకు దృఢంగా సంకల్పించండి. ప్రతిరోజు ఈ విధంగా ఆత్మావలోకనము చేసికొంటే క్రమంగా నీవు ఆ స్థితిని చేరగలవు.

.........

ప్రతి మానవునికి, ప్రతి రూపమున దగిన గాసియస్ రూపము వానికి సంబంధించిన రాశిలో ఉంటుంది. అది నేరుగా అనుభవములను తీసికొనచాలదు. దీనికి పూర్ణ చైతన్యము సర్వజ్ఞత్వము కలవు.

........

'కుండలిని' ఆకాశములో అత్యంత కాంతివంతమైన నక్షత్రము వలెనుండే తేజోరాశి. దీనిని మూడున్నర చుట్లు చుట్టుకొనియున్న సర్పాకృతితో పోల్చెదరు. ఆదిశేషుడు కుండలినికి ప్రతిరూపమను కుంటే, దాని ప్రాముఖ్యత మనకర్థమవుతుంది. ఆదిశేషునిపై విష్ణుమూర్తి పవళించి ఉంటాడని మన పురాణములు చెప్పుచున్నవి. ఆదిశేషుడు లేకపోతే ఏమి జరుగుతుంది? విష్ణుమూర్తి సముద్రములో పడిపోవలసిందే కదా! ఈ ఉదాహరణ ప్రకృతి పురుషుల, పరస్పర సహకార మవసరమనే విషయాన్ని తెలియపరుస్తుంది.

..........

**యం.టి.ఏ. గారి ఆదేశాలు :**

1) నిధి నిక్షేపాలెక్కడున్నవో అని వెదికే పని వద్దు.

2) ఏదైనా ఒక విషయంలో, అది మంచిదైనా సరే ఎవ్వరిని బలవంతం చేయవద్దు.



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 10

3) అపారంగా ధనం సంపాదించి, కూడబెట్టాలనే ప్రయత్నము వద్దు. **ఉదా :** లాటరి, ఇన్సూరెన్స్.

(ఒకసారి యం.యన్.గారు ఇన్సూరెన్స్ పాలసీ తీసికొన్నారు. కారణాంతరముల వల్ల, గడువు తీరి ఆ పాలసీ నిరుపయోగమై రు.600/- నష్టపోయారు.)

..........

ఒంగోలు యోగ స్కూలు ప్రారంభించాలనే సంకల్పము 1927 మార్చి 27వ తేదీన కలిగింది.

**నెం. 53 :** (ఒంగోలు మాస్టర్‌గారు ప్రార్థనలన్నింటిని క్రోడీకరించి, వానికి వరుస నంబర్లను ఇచ్చినారు.) నెం. 53 'రిషి రెగ్యులేషన్స్' కోర్సుకు ఇవ్వబడింది. ఈ కోర్సులో చెప్పబడిన మహానుభావులెవరు? వీరు దీనికి సంకేతము? మన పురాణములలో ఈ మహా ఋషులను గురించి ఏమని చెప్పబడినది? ఈ ఋషులందరిలో నారదుడు మాత్రము ప్రతికల్పములోను, ఉన్నట్లు తెలియుచున్నది. ముందు ముందు సాధకులకు వచ్చే ఆలోచనలకు ఒక విలువ, విశిష్టత ఉంటుంది. ఒకసారి ఒంగోలు మాస్టర్‌గారు నాకును, ఈ రిషి రెగ్యులేషన్స్‌లో మొదటివాడైన అంగీరసునకు ఏమైన సంబంధమున్నదేమో గమనించండి అని మమ్ములనడిగిరి (వారి శిష్యులలో ఒకరు ఈ విషయములను మనకు తెలియచేయుచున్నారు.) ఈ ఋషులకు హయ్యర్ ప్లేన్సుకు సంబంధమున్నది. ఒంగోలు మాస్టర్‌గారు భద్వాజస గోత్రీకులు. వీరి ప్రవరలో (గోత్రమునకు

సంబంధించిన ముగ్గురు ఋషులు). అంగీరస మహర్షి, మొదట రావటానికి కారణమేమి? ఈ ముగ్గురు మూడు ప్రిన్సిపుల్స్‌ను తెలియచేయుచున్నారు.

**10-5-31 : నెం. 52 స్పెషల్ :** ఇది రాజయోగమునకు సంబంధించినది. ఇందు 6 విభాగములున్నవి. ఈ ఆరు యోగములు పూర్తిచేసినవారు మన యోగానికి అర్హత పొందుదురు. మీడియమ్స్‌కు మాస్టర్‌గారు "ధ్యానములో మాస్టర్‌గారిని చూడాలి. ప్రస్తుతము మీరు ఏ స్థితిలో నున్నారో? ఇకముందు ఏమి చేయాలో తెలిసికొనాలి. మంచి అవకాశ ములను, బుద్ధి కుశలతను సక్రమంగా వినియోగించు కోవాలి."

..........

ఈ యోగాన్ని విస్తరింపచేయాలంటే నాకు (యం.యన్. గారికి) శ్రద్ధాసక్తులతో యోగము చేయువారు కొద్దిమందైనా సరే కావాలి. వారు చాలు నాకు. ఇటీవల ఇంతవరకు వెలుగుచూడని, యోగ నోట్స్ మాకు (మీడియములు) ఈ మధ్యనే అందుబాటులోకి వచ్చినవి. యోగంలో చేరినపుడు కూడా కొన్ని నియమములున్నవి. ఒక పురాణగాథ ఉన్నది. ఒక రాజు మట్టితో ఒక ఆవును చేసి దాని నుండి (పాలు కాదు) ఓజస్సు, బలము పితికినాడట. దీని భావమేమి? బాగుగా ఆలోచించండి. మీకే గ్రాహ్యమవుతుంది.

...............

ప్రారంభములో ప్రాక్టీసుకు ముందు ఏ ప్రార్థన ఉచ్చరించటం ఉండేది కాదు. యోగసానుభూతిపరులు (యోగ సింపతైజర్స్



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 11

లేక మీడియములు కాని సాధకులు) బాహ్యానికి ఏదో ఒక ప్రార్థన ఉంటే బాగుండునని అభిప్రాయపడినారు. (కనుకనే ప్రేయర్ ఫారములో ప్రార్థన చేర్చటం జరిగింది). మీరు ఏ ప్రార్థన చేయకపోయినా సముఖమున, అలా కళ్లు మూసికొని కూర్చొంటే చాలు మీలో వర్కింగ్ సాగిపోతుంటుంది. ఐనా బాహ్యానికి, ఏదో ఒక ప్రక్రియ ఉంటే బాగుండు ననిపించింది. అందుచే, ప్రేయర్ ఫారము రూపములో అచ్చొత్తించి, మీకు ఇవ్వటం జరిగింది. నా వద్దకు వచ్చి ప్రార్థనలు చేసుకుంటుంటే రోగాలు నయం కావటం యాదృచ్ఛికము (అనుకోకుండా జరగటం).

ఒంగోలు మాస్టర్‌గారు ప్రేయరు ఫారములో చేర్చిన ప్రార్థన.

("పరమాత్మా! పరబ్రహ్మా! తేజోమయా! నా దేహమును, మనస్సును, ఆత్మను తమకు అర్పణము చేయుచున్నాను. ఈ కింకరుని తమ దాసానదాసునిగా అంగీకరించి, ఉద్ధరించి దేహ, మన, ఆత్మయుతుడైనన నన్ను పవిత్రుని చేసి తమ దివ్య సంకల్పమగు లోకకల్యాణము నందు, తమరు నాకు నియోగించిన ధర్మమును నెరవేర్చుటకు, తగిన వానిగా, అర్హునిగ చేయుడు.)

**ఇంద్రుడు, రావణుడు :** వీరిద్దరును అనేక దుష్కృత్యములు చేసినవారే! ఐనా రావణుని మరణము హీనమైనది. అతడు సీతాదేవిని (ప్రకృతిని) పొందాలని చూచాడు. అప్పటి సృష్టి ధర్మము ప్రకారము ప్రకృతిని స్వాధీనము చేసికొనుట ధర్మ విరుద్ధము కనుకనే వానికి అట్టి మరణము ప్రాప్తించింది.

........

కుంభకోణం మాస్టరుగారు మీడియములతో తనకంటె గొప్పదైవమొకరున్నారని, అందుచే వారు తన్ను పూజింపరాదని చెప్పిరి. దీనిని ఆసరాగా తీసికొని కొందరు మీడియములు అహంకరించి, పైనున్న దైవము వారికి కనబడుచున్నారని చెప్పటం మొదలుపెట్టిరి. ఆ తరువాత జరిగిన సంగతి అలా ఉంచండి. మాస్టర్‌గారు అలా ఎందుకు చెప్పిరో ఆ విషయం వదలి వేయండి. నేను (మాస్టర్ యం.యన్.) ఇప్పుడు స్వానుభవముతో నిశ్చయముగా చెప్పుచున్నాను. వినండి, మాస్టరు సి.వి.వి. వేరెవరో కాదు. పరమాత్మయే! పరబ్రహ్మమే! సందేహము లేదు.

..........

వెనుకటి ఆధ్యాత్మిక సాధనలలో బ్రహ్మానందానుభూతి దివ్యజ్ఞానము అనే స్థితి వారు తన్మయావస్థ (సమాధి స్థితి)లో నుండగా కలిగేది. కాని మన యోగములో మనము పూర్ణ చైదన్యావస్థ (Full Consciousness)లో ఉండగనే లభించును. సాధనలో మొదట మనలోని మలినములు బయటికి నెట్టివేయబడును. పైనుండి అమృత బిందువులు మనలోనికి ప్రవేశించటం మొదలుకాగానే, మలినములు బహిష్కరింపబడి మన అనుభవానికి, మంచి చెడు కలిసి వస్తుంటాయి. పూర్ణ సుషుప్త స్థితి (పూర్తిగా స్పృహలేని అచేతనావస్థ) పూర్ణజాగ్రతావస్థ. ఈ రెంటికి మధ్య స్థితిని సమాధిస్థితి అనవచ్చును.

.......



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 12

ఆంగ్లములో 'ఇసోటరిక్' అని ఒక పదమున్నది. ఆధ్యాత్మిక సాధనలలో దీనికి ప్రాధాన్యమున్నది. ఏసుక్రీస్తు శిష్యులలో 12 మంది ముఖ్యులుండిరి. వారి శిష్యులలో వీరు విశ్వాసనీయులు, ఆంతరంగికులు, స్వీయులు. ఇట్లే ఒక ఆధ్యాత్మిక గురువు యొక్క ఆంతరంగిక శిష్యబృందమును "ఇసోటరిక్ సర్కిల్" అందురు. ఆధ్యాత్మిక సాధనలలో, గురువు గారి వద్ద దీక్ష తీసికొనిన వెంటనే శిష్యులలో ఒక నూతన ప్రక్రియ మొదలవుతుంది. ప్రధమంగా వానిలోని సహజాతములు (పుట్టుకతో వచ్చిన గుణగణములు, ఈ జన్మలో వాని స్వభావములు, అలవాట్లు, తనలో కారణాంతరమువల్ల అణచి వేయబడియున్న కోరికలు, మంచి చెడు అన్నియు బయటికి నెట్టివేయబడును. ఈ రకంగా జరగటం అనేది సాధకునిలో తాను త్వరగా పవిత్రునిగా మారాలి అనే దృఢమైన సంకల్పమును బట్టి ఉంటుంది.

**12.5.32 :** సాధకునికి ఇనిషియేషన్ సమయములో గురువుగారు ఒక నామరహితమైన పాయింటు వద్ద 'టచ్' (తాకుట) ఇవ్వటం జరుగుతుంది. ఆ పాయింటు ఏమిటో మీరు తెలిసికొనుటకై ఒక ప్రత్యేక సాధన చేయిస్తాను.

....

శీతలము, ఉష్ణము ప్రతిపదార్థము యొక్క రెండు ముఖ్యమైన లక్షణములు. ఒక్కొక్కసారి ఈ రెంటిలో ఏదో ఒకటి పని చేస్తుంది. ఒక విశేషమున్నది ఈ రెండు గుణములు ఒకేసారి పనిచేస్తే దానిని 'కూల్‌ఫైర్' (చల్లని వేడి) అంటారు. దీని

విషయము కూడా ధ్యానములో తెలిసికోవాలి. ఈ క్రింది విషయములను గురించి ఆలోచన చేయండి.

1) ...... అనే సాధకుని నడవడి, 2) ప్రాక్టీస్ నియమములు పాటించుట – అహంకారము. 3) ఆంతరంగిక శిష్యకూటమి. 4) వి.యల్., బి.కె. – ఈ సాధకులు చేస్తున్న ప్రచారము నేను అవసరమనుకుంటే ఒక సాధకుని మనస్సును క్షణంలో మార్చగలను.

**16.5.31 :** జీవితం సరళంగా సాగిపోతుంటే అది చప్పగా ఉంటుంది. మధ్య మధ్య కష్టాలు రావటం అవి తీరటం. ఇలా సంఘటనలు కలకలుపుగా ఉంటేనే మనము జీవితాన్ని పూర్తిగా ఆస్వాదించకలము. 1938 నాటికి గ్రహమండలంలో మార్పు రాబోతున్నది. ఒక నూతన శకం ఆరంభమవుతుంది. గ్రహములను శాశ్వతత్వ సాధనకై లీడ్ చేయటం జరుగుతుంది.

....

అవ్యక్తంగానున్న భగవంతుడు శక్తి హీనుని వంటివాడు. ఆ దైవమే భూమిపై వ్యక్తమై ఆకారం తీసికొంటే ఆ రూపంలో అమితమైన శక్తి దాగి ఉంటుంది. సాధనలో మీలోని ఆ శక్తియేమిటో తెలిసికొనటానికి ప్రయత్నించండి. అర్థమవుతుంది.

## యోగస్కూలు కుంభకోణము

***(గత సంచిక తరువాత భాగము)***

కోడిపెట్టకు తన గుడ్డులోని పిల్ల ఎప్పుడు బయటి ప్రపంచములో అడుగిడాలో బాగా తెలియును. కనుక సమయ



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 13

మాసన్నమైనపుడు, తన ముక్కుతో ఆ గుడ్డును పొడిచినపుడు, కోడిపిల్ల గుడ్డునుండి బయటపడును. ఇట్లే మాస్టర్‌గారు యోగము సిద్ధించు కాలమాసన్నమైనపుడు మీడియములకు తగు సూచనలనందించును. వారు పేర్కొనిన మరొక ఉదాహరణ, గడియారములు కర్మాగారములో తయారగు విధానము. గడియారములో, చక్రములు, పిన్నులు, బాలెన్స్ వీలు, స్క్రూలు మొదలగు విడి భాగములు కర్మాగారములో వేరువేరుచోట్ల తయారగును. మెకానిక్ వాటినన్నింటిని ఒకచోటికి చేర్చి (ఎసెంబుల్ చేసి) మెయిన్ స్ప్రింగ్ అమర్చి, 'కీ' ఇచ్చి, చివరగా దానిని కదిలించి వదిలినపుడు, అది పని చేయుటం ఆరంభించును. ఇదే విధంగా మన శరీరములోని అనేక భాగములలో జరుగవలసిన మార్పులు చేర్పులు జరిగిన తరువాత, గుడ్డులోనుండి పిల్ల బయటికి వచ్చినట్లు, నూతన శరీరముతో దివ్యమానవుడు బయల్వెడలును. గడియారము తయారీలో మెకానిక్ వహించు బాధ్యతను, మీడియముల విషయములలో మాస్టర్‌గారు నిర్వర్తించెదరు. మీడియముల డెవలప్‌మెంట్, యోగ సిద్ధి అనేవి ఎలా పరస్పరాశ్రితమై ఉండునో తెలియచేయటానికి మాస్టర్‌గారు మరియొక ఉపమానమును ఉదహరించారు. ఏదైనా ఒక ప్రదేశములో ప్రథమంగా విద్యుద్దీపముల ఏర్పాటు చేయవలెననిన, ముందుగా క్రమ విధానములో కొన్ని పనులు జరగాలి. మొదట విద్యుదుత్పాదక కేంద్రమును స్థాపించాలి. విద్యుత్ ప్రసారమునకు అనువుగా

స్తంభములను ఏర్పాటు చేయాలి. వీటన్నింటిని వైర్లతో కలపాలి. విద్యుత్ ప్రవాహాన్ని కంట్రోలు చేయటానికి తగిన ఏర్పాట్లు చేయాలి. బల్బులకు వైర్ కనెక్షన్ ఇవ్వాలి. మెయిన్ స్విచ్ అమర్చాలి. అన్ని ఏర్పాట్లు పూర్తిఐన పిదప, స్విచ్ ఆన్ చేయగానే, విద్యుత్తు శరవేగముతో వైర్లగుండా ప్రవహించి బల్బులనన్నింటిని ఒకదాని తరువాత ఒకటి వెలుగునట్లు చేయును. బల్బులు వెలుగు సమయముల మధ్య విరామము కొన్ని క్షణములే ఐనను మనకు అన్ని బల్బులు ఒకేసారి వెలిగినట్లు కనబడును. ఇదే విధంగా మీడియములందురు యోగసిద్ధిని దాదాపు ఒకే సమయములో పొందుదురు. మానవులందరు తృప్తితో, సంతోషంతో, శాంతితో, ఏ రోగబాధలు లేకుండా జరామరణములు లేకుండా, ఏ కోరికలు లేకుండా, శాశ్వతంగా, అమృతులుగా, అందుకు తగిన దివ్యశరీరముతో, ఆనంద మూర్తులుగా విలసిల్లునట్లు చేయుట కొరకే ఈ యోగము స్థాపించబడినది. ప్రస్తుత విధానములో మానవుడు అస్వతంత్రుడు. వాని మనుగడ అనేక బాహ్య, ఆంతరిక అవసరములపై ఆధారపడియున్నది. అట్లుకాక ఈ యోగసాధన వలన, యోగము సిద్ధించినపుడు మానవుడు పూర్ణ స్వాతంత్ర్యముతో జీవన్ముక్తుడగును. ఈ యోగము మానవులందరకు ఏ బాధలు దుఃఖములు లేని దివ్యానందస్థితిని చేకూర్చును. (Pure Merry Life) బైబిలులోని 'కొరింథియన్' అధ్యాయములో చెప్పబడిన భవిష్యద్వాణి ("మానవుని చిట్టచివరి



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 14

శత్రువైన మృత్యువు కూడ నిర్మూలింపబడును) ఈ యోగము వలన ఋజువు పరచబడును.

అన్ని యోగములలో మాదిరిగానే, ఈ యోగములోను కుండలిని ఉత్థానము (పైకిలేచుట)నకు ప్రాధాన్యత ఉన్నది. ఇట్లే మన శరీరములో నిర్వాణ, పరనిర్వాణ మొదలగు ఘట్టముల (ప్లేన్స్) ఉనికిని కూడ, ఈ యోగము అంగీకరిస్తుంది. ఇతర యోగములలో, దివ్యజ్ఞానము, దివ్యానందము అనేది సమాధి స్థితిలో మాత్రమే లభ్యము కాగా, ఈ యోగములో ఆ స్థితి పూర్ణ జాగ్రతావస్థలోనే కలుగుతుంది. మానవునిలోని ఏడు ప్లేన్స్‌లోని జ్ఞానమంతా ఏకీకృతమై, ఒకే ఒక్క ప్లేనులో అనగా ఎనిమిదవ ప్లేనులో పరిపూర్ణ జాగ్రతావస్థలో, దివ్యస్థితిలో వర్కు చేయును. మరియొక కవిశేషమేమనగా, ప్రాచీన యోగము లన్నియు భౌతిక శరీరమునకు శాశ్వతత్వము చేకూర్చటమనే విషయమునకు ప్రాధాన్యత నీయలేదు. ఈ యోగములో శరీరానికి శాశ్వతత్వము కల్పించటమనేది మూలసూత్రము. శాశ్వతమైన నూతన శరీరమును, సాధకుడు ఈ యోగ సాధన ద్వారా పొందును. అది పంచభూతములకు, ప్రస్తుత సృష్టి ధర్మాలకు అతీతమై, పూర్ణ స్వాతంత్ర్యము కలిగి ఉంటుంది. యోగ సాధన ద్వారా ప్రాకృతమైన చైతన్య స్థితికి, అత్యున్నతమైన ఆధ్యాత్మిక స్థితికి లింకు ఏర్పడును. ఈ విధంగా మాయ, భ్రమ, ఊహ అనే వాటికి అతీతంగా ఆధ్యాత్మిక సత్యములు సాధకుని కందును.

ఈ నూతన యోగమునకు మన ప్రాచీన ఆధ్యాత్మిక గ్రంథములు. (భగవద్గీత, ఉపనిషత్తులు, వేదములు ఇత్యాదులు) ఆధారభూతములు (బేసెస్) కావు. ఈ యోగ సిద్ధాంతములు, సూత్రములు (విధానములు) నూతనములు సాటి లేనివి. విశిష్టమైనవి. మానవునికి ఇప్పుడు అందుబాటులో నున్న విజ్ఞాన సర్వస్వము. వానిని జనన మరణ చక్రభ్రమణము నుండి గాని, జీవితములో వానికి అడుగడుగునా బాధించు కోరికలు, వ్యాధులు, కష్టాలు, దుఃఖాలు మొదలైన వాటినుండి కాని విముక్తి ప్రసాదింపలేకున్నవి. ఒక ప్రసిద్ధ ఆంగ్ల కవి నుడివినట్లు, "ప్రాచీన విధానములు అవి ఎంత మంచివైనా, రానురాను అవి ప్రపంచమును (మానవులను) తప్పుదోవ పట్టించును. కనుక మారుచున్న కాలానుగుణంగా, ఇవి ప్రక్కకు తొలగి నూతన విధానములకు స్థానము కల్పించును.

"The old order Changeth yielding place to new, lest one good custom should corrupt the world" ప్రపంచము, నిరంతరము మార్పు చెందుతూ ఉంటుంది. గణితశాస్త్రములో స్థిర సంఖ్య (constant) అనేది ఉండునేమో గాని ప్రపంచములో మాత్రము స్థిర విధానము (స్థితి) అంటూ ఉండదు. ప్రకృతి ధర్మము స్థిరము కాదు. గమనశీలి చైతన్యమైనది. విశ్వానికి ఆవలనున్న దివ్యస్థితుల నుండి (లోకముల నుండి), నిరంతరము విశ్వములోనికి దిగివచ్చుచున్న "శక్తి" ప్రభావము వలన ప్రకృతిలో (ప్రపంచములో) మనకు



C.V.V. (August'08).p65 15 First Proof Shreesai Graphics

తెలిసికాని, తెలియకగాని నిత్యము మార్పులు జరుగుచునే ఉండును. పరిణామము (Evolution) జడము, (Static) కాదు. అది చైతన్యవంతము (Dynamic) ముందుకు సాగిపోతూ ఉంటుంది.

మన ప్రాచీన వేదాంత గ్రంథములు తెలియచేసిన సిద్ధాంతములు నిత్యసత్యములనుకోవటానికి వీలు లేదు. వానిని మనము జాగ్రత్తగా విశ్లేషించి, వాని విలువలను నిర్ధారించుకోవలసి వుంటుంది. ఉదా : అమృతత్వము (మరణ రాహిత్యము), ముక్తి లేక మోక్షము, మనుగడ (ఉనికి – existence) కర్మసిద్ధాంతము నిర్వాణము.

**మరణరాహిత్యము :** ఇప్పటివరకు మరణ రాహిత్యమంటే మనిషి చనిపోయిన తరువాత తిరిగి జన్మ లేకుండా ఉండటమని విశ్వసించేవారు. కాని ఈ యోగము మరణ రాహిత్య మనేది, బ్రతికి యుండగనే, ఈ జన్మలోనే మరణమును జయించుట వలన సాధ్యపడునని సూత్రీకరిస్తున్నది. మానవ జన్మ లక్ష్యము జనన మరణముల నుండి విముక్తి పొందటం కాదు. ఏదైనా ఒక తత్వశాస్త్ర సిద్ధాంతము (Philosophical doctrine) యొక్క విశ్వసనీయత అది అనుభవపూర్వకముగా రుజువు కాబడినపుడే అందరికి ఆమోదయోగ్యమవుతుంది. దుఃఖములు, దారిద్ర్యము మొదలైన వానిని జయించాలి. వీనిని మన జీవితంలో స్థానము లేకుండా చేయటానికి ప్రయత్నించాలి. మరణించిన తరువాత స్వర్గసుఖముల ననుభవించటం అనే భావనకు కాలదోషం

పట్టింది. అశరీర స్థితిలో ఏవో సుఖాల ననుభవించకలమనే ఊహ లేక నమ్మకము భూమిపై లౌకిక సుఖములు కొన్ని అనుభవిస్తున్నా, ఇక్కడ స్థిరంగా ఉండాలని మనలను బాధించే అన్ని పరిస్థితులను అధిగమించాలనే ప్రయత్నమునకు దోహదము చేయదు. పరబ్రహ్మను అనుభవపూర్వకముగా తెలిసికొనటమంటే మరణ రాహిత్య స్థితిని పొందటమే. ఈ సూత్రమును మరణము కలవారికే అన్వయించాలి. మరణించే గుణము కల మానవుని మరణము లేని అమృత స్థితిని పొందేలాగా వానిలో మార్పులు తీసికొని రావాలి. మరణము అనే స్థితిలేని వస్తువులకు అన్వయించరాదు. మానవుడు ఆత్మజ్ఞానమును అనుభవ పూర్వకముగా గ్రహించి తనకు తానే అమృతుడు కావాలి. మరణమును జయించాలి.

**ముక్తి :** ముక్తి లేక మోక్షము అంటే, తిరిగి జన్మించని స్థితిని పొందటము. చనిపోయిన తరువాత ఒక వ్యక్తి జన్మలేని స్థితిని పొందినాడనుటకు నమ్మకము (రుజువు) ఏమిటి? మనకున్న పరిమిత జ్ఞానముతో ఈ విషయమును రుజువు పరచలేము కదా! మరణానంతరము కలిగేది అశరీర స్థితి. ఈ శరీరముతోనే జీవితము కొనసాగితే ముక్తి అనే స్థితిని మనము గుర్తింపకలము. రుజువు పరచగలము. కనుక ముక్తిని పొందినవాడు భూమిపై శరీరముతోనే ఉండాలి. ఇక్కడే జీవన్ముక్తుడుగా ఉండాలి. ఇట్టి జీవన్ముక్త స్థితిని ఇంతవరకు ఎవ్వరును పొంది యుండలేదు. మరణానంతరము లభించగలదనే ముక్తి నిరూపించటానికి వీలుపడని భావన (Abstract) మాత్రమే.



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 16

**కర్మ :** కర్మ అంటే వెనుకటి జన్మలో మనము చేసిన కార్యముల ఫలితమును ఈ జన్మలో అనుభవించుటం – అని మనము అర్థము చెపుతున్నాము. ఈ కర్మ సిద్ధాంతము అమలు కావాలంటే వెనుకటి జన్మ, తరువాత జన్మ అనేవి ఉండి తీరాలి. మానవుడు ప్రప్రథమంగా జన్మ తీసికొనునపుడు వాడు వెనుకటి జన్మ ఫలముననుభవించుట ఎట్లు? ఒక రకంగా కర్మలు చేయటం, వాని ఫలితము అనుభవించటం, మళ్లీ చేయటం, మళ్లీ అనుభవించటం, ఈ రకంగా కర్మ అనేది నిరంతరము కొనసాగే ఒక విధానము లేక ప్రక్రియ.

ప్రాణము – ఉనికి (Life and Existence) అనేవి ప్రత్యేకంగా లేవు. ఈ రెంటిని, ఒకటిగానే భావించాలి. వీనిని గురించి వివరింపనవసరము లేదు. అందరికి అనుభూతమే. భౌతిక శాశ్వతత్వమును సాధించటానికి ఈ విషయమును ముందుగా తెలిసికోవాలి. అమృతత్వము (మరణ రాహిత్యము) శాశ్వతత్వము అనేవి స్వీయముగా తాను ఏర్పరచుకొనవలసినదే కాని అవి బాహ్యమైన పరిస్థితులు, లేక విషయములపై ఆధారపడి ఉండరాదు. భూమిపై మానవులను శాసించు ప్రాకృత విధివిధానముల కతీతంగా, ఏ పరిమితులు లేక జీవించటమే నిజమైన స్వాతంత్ర్యము అనగా ప్రకృతి సిద్ధములైన జరామరణములు రోగములు, నొప్పులు, దుఃఖములు, శరీరం శిథిలమవుతూ జవసత్వములు కోలుపోవటం, శరీరం నిరంతరము మార్పునకు లోనుకావటం మొదలగు వాటన్నింటికి అతీతముగా జీవనము

గడపటమన్న మాట. ఆ స్థితిలో మానవుడు తనకు తానుగా సృష్టి చేయకలిగి, తన ఇష్టానుసారంగా వ్యవహరించకలిగి ఉంటాడు. భూమిపై శరీరముతో ఏ పరిమితులు లేక జీవిస్తూ ఉండటమే స్వాతంత్ర్యము అనే దానికి సరియైన అర్థము. అట్టి మానవుడు 'ప్రాణము' (లైఫ్) యొక్క లక్షణములు, శక్తులు సంపూర్ణముగా ప్రకటించ కలిగియుండును. ఇదే పూర్ణ మానవుని స్థితి.

ఉనికి – ఇది ప్రాణము జీవనము అనే వాటి యొక్క పూర్ణ వికాస స్థితి. ఈ సందర్భములో సంసారముపై వ్యామోహము. సర్వ సంగపరిత్యాగము, కోరికలను అణచివేసికొనుట (చంపుకొనుట) అనే వానిని గురించి కూడా పునరాలోచన చేయవలసి వుంటుంది. కోరికలను అణచివేయుట, లేక పూర్తిగా వానిని కంట్రోలు చేయుట. ఈ రెండును అభిలషణీయములు కావు. కోరికలు నశించుట అనేది, వాటిని పూర్తిగా తీర్చుకొనిన తరువాతనే సాధ్యము. అట్లుకాక వాటిని ప్రయత్నపూర్వకముగా అణచివేసిన ఎడల, ఆ కోరికలు మనసు పొరలలో ఎక్కడో దాగియుండి ఏదో ఒక సమయములో మనసు అదుపు దప్పి వ్యవహరించి, సర్వనాశనానికి దారితీస్తుంది. ప్రపంచములో పూర్తిగా మంచి, పూర్తిగా చెడు అనేవి ఎప్పుడూ ఉండవు. ఉదాహరణకు వేడి, చల్లదనము అనేవి ఒకే శక్తి యొక్క ద్వంద్వ స్థితులు. వాటి గుణములు వేరుగా కనపడవచ్చును. కాని మూలమొక్కటే. ఇలా ప్రపంచములో ప్రతిది ద్వంద్వము (రెండు)



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 17

గానే ఉండును. మంచి–చెడు, రాత్రి–పగలు, సుఖము–దుఃఖము, చల్లదనము వేడి ఇలా అన్నమాట.

**మాయ :** మాయ అంటే ఏమిటి? దీనినే మన పెద్దలు. అవిద్య భ్రమ అని చెప్పి యున్నారు. ఆత్మ – పదార్థము (Spirit and Matter) అనేవి సత్యము యొక్క రెండు దశలు. సత్యమును గుర్తెరిగినచో ప్రపంచములోని భిన్నత్వంలోని ఏకత్వము బోధపడుతుంది. ఈ జ్ఞానమును పొందటమంటే సర్వసృష్టికి మూలమైన పరబ్రహ్మమును తెలిసికొన్నట్లే. ఐతే ఈ బ్రహ్మ జ్ఞానాన్ని బాహ్య సాధనముల వల్లకాక, ప్రత్యక్షానుభూతితో తనకు తానుగా పూర్ణ చేతనావస్థలో తెలిసికొనాలి. పురుష– ప్రకృతి అనేవి కూడా ద్వంద్వములే. 'పురుష' ప్రిన్సిపుల్ ధనాత్మకమును (positive) పురుష తత్వమును సూచిస్తుంది. ప్రకృతి ఋణాత్మకము, స్త్రీ తత్వమును తెలియచేస్తుంది. ఈ రెంటికలయిక (ధన, ఋణ శక్తుల కలయిక) పూర్ణచేతనావస్థలో జరిగినపుడు, పూర్ణత్వము, బ్రహ్మత్వము స్వానుభవములోనికి వస్తుంది. అర్థనారీశ్వరుడైన శివుడు శివశక్తుల ఏకరూపమే కదా! ఇదే మన గమ్యము, ఆదర్శము. నిత్యము ముందుకు సాగిపోవుచున్న పరిణామము యొక్క గమ్యము కూడ ఇదే. ఈ ఆదర్శము రుజువు పరచబడినపుడే భూమిపై దైవరాజ్యము (KIngdom of God). అనంత ప్రాణుల ఆవిర్భావము సిద్ధించును.

***తెలుగు సేత : రా॥ కృష్ణమూర్తి***

## మాస్టర్ సి.వి.వి. గారి 141వ జన్మదిన సమావేశములు
## మాచర్ల

మాస్టర్ సి.వి.వి.గారి 141 జన్మదినోత్సవం మాచెర్లలో 13వ వార్డులోని శ్రీ రెడ్డి శివకుమారి నాగేశ్వరరావు గారి స్వగృహంలో 60మంది యోగమిత్రులతో ఉదయం 6 గం॥ల నుండి 7 గం॥ల వరకు జనరల్ ప్రేయర్. ప్రేయర్ అనంతరం టిఫిన్ ఆ తరువాత 9 గం॥లకు పిడుగురాళ్ల నుండి వచ్చిన శ్రీ జె. నారాయణమూర్తి మార్కాపురం నుండి వచ్చిన శ్రీమతి ఎం.లక్ష్మమ్మగార్లు వారి వారి అనుభవాలను చెప్పారు. అందులో శ్రీ జె.నారాయణమూర్తి గారు తన స్వానుభవం చెపుతూ ఒకనాడు మోటారు సైకిలుపై వెళుతూ జారి పడ్డారట. వెంటనే వారి చేతులు స్పర్శ కోల్పోయాయట. ఆ స్థితిలో ఎదురుగా ఆశ్రమం కనిపించిందట. వెంటనే కండ్లు మూసుకొని మాస్టర్ సి.వి.వి. గారికి నమస్కరించారట. 2 నిముషాల తరువాత తన చేతులు తన స్వాధీనానికి వచ్చినట్లు ఆ విషయాన్ని డాక్టరు గారికి చెబితే ఆయన ఆశ్చర్యపోతూ అది మీ అదృష్టం లేకుంటే ఎంత గందరగోళం అయ్యేదో అని చెప్పారట. అలా మిగిలిన వారు తమ తమ అనుభవాలు. అనంతరం 10.20 గం॥లకు మాస్టర్ గారి జన్మదినం కనుక మరలా ప్రేయర్ 11.00 వరకు సాగింది. ఆ తరువాత 12.30 కు భోజనాలు. అనంతరం 2 గంటలు విశ్రాంతి. ఆ తరువాత మరలా యోగమిత్రుల అనుభవాలు. కలకత్తా నుండి టెలిఫోన్ ఎ.ఇ. గారైన ఎం. కాశీవిశ్వనాథం



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 18

గారు కోర్సెస్ వాటి ప్రత్యేకతల గురించి సుదీర్ఘమైన ఉపన్యాసం. ఆ తరువాత చినకాకాని నుండి వచ్చిన కొత్త రామకోటయ్య గారి కుమారుడు తమ నాన్నగారితో కలిసి చేసిన ప్రేయర్ వాటి అనుభవాలు యోగమిత్రుల హృదయాలకు ఆనందాన్ని కలిగించాయి. 6.00 గం॥ల ప్రేయర్ అనంతరం టిఫిన్. యోగ సాధకురాలైన రెడ్డి అనసూయమ్మ గారు తన స్వంత ఖర్చులతో "భృక్తరహిత తారక రాజయోగము – ఆణిముత్యాలు" అనే పుస్తకాన్ని 50 కాపీలు ఫొటోస్టాట్ తీయించి యోగ సాధకులకు పంచారు. అనంతరం గృహస్తులు శ్రీ రెడ్డి శివకుమారి రెడ్డి నాగేశ్వరరావు దంపతులు ధన్యవాదాలతో వీడ్కోలు చెబుతూ సభ ముగించారు.

ఇట్లు
యోగ సాధకులు
ఉల్లి రామసుబ్బయ్య
మాచెర్ల

## పిడుగురాళ్ళ

16వ తేది సాయంత్రము 4.00 గంటల నుండి 17వ తేది రాత్రి 8.30 గం॥ల వరకు యోగ సమావేశం జరుపబడింది. దాదాపు 50 మంది సాధకులు పాల్గొన్నారు. 16.8.08 సా॥ 4.00 నుండి 5.00, రాత్రి 7.30–9.00 (తెల్లవారుజామున గ్రహణ సమయం) 17.8.08 1.06 – 4.15, 7.30 – 11.00

మరల సా॥ 4.00 - 5.00 మరల 7.30 - 8.30 వరకు జరిగింది. జనరలు ప్రార్థనలు, మెరిడియన్ ప్రార్థన, గ్రహణ సమయములో ఎర్త మౌల్డింగ్ ప్రిన్సిపుల్స్‌తో ఎక్లిప్సు కోర్సు, మాస్టర్సు కోర్సు, ఫుల్‌మూన్ కోర్సు, కొన్ని ప్రత్యేక కోర్సులు, ఆరోగ్య ప్రార్థనలు సాధన చేయడం జరిగింది. 17.8.08 రాత్రి 8.30కు శాంతి ప్రార్థనతో సమావేశము ముగిసింది.

సెక్రటరి

పిడుగురాళ్ళ యోగమిత్రులు

పిడుగురాళ్ళ

**మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తారకరాజ యోగ**

**సహస్రసాధక సాధనా సమావేశము - 2008**

## ఆహ్వాన పత్రిక

***వేదిక :***

తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణమండపం,

విజయవాడ - 520 010.

ఫోన్ : 0866 - 2470377

***తేదీలు :*** 20-9-2008 శనివారం, 21-9-2008 ఆదివారం

***ఆహ్వానించువారు :***

మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తాక రాజయోగ ట్రస్ట్

(కుంభకోణం యోగాలయ మిత్ర సంఘం అనుబంధ సంస్థ)

విజయవాడ



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 19

సెంట్రల్ లోటస్ కాంగ్రిగేషన్ కమిటి, 2, డబీర్ ఈస్ట్ స్ట్రీట్,

కుంభకోణం మరియు కృష్ణాజిల్లా యోగమిత్రులు

ప్రియమైన యోగమిత్రులారా!

2008 సహస్రసాధక సాధనా సమావేశం సెప్టెంబర్ 20, 21 తేదీలలో శని, ఆదివారాలలో తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ బందరు రోడ్డులోని రేడియోస్టేషన్ వెనుక గల కళ్యాణ మండపం నందు జరుగును.

ఈ సమావేశమందు మాస్టరు సి.వి.వి. భౌతిక శరీరంతో త్వరలో తిరిగి భూమిపై అవతరించుటకు, భౌతికామృతత్వ సంఘటితమైన దివ్యమానవావతరణకు పూర్ణప్రాణసిద్ధికై సాధన చేయబడును.

కావున యోగమిత్రులందరూ ఈ సమావేశంలో పాల్గొని మాస్టర్ గారి కృపకు పాత్రులగుదురు గాక.

ఇట్లు

సదామాస్టరు గారి సేవలో...

మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తారక రాజయోగ ట్రస్ట్

విజయవాడ

**సెంట్రల్ లోటస్ కాంగ్రిగేషన్ కమిటి కృష్ణాజిల్లా యోగమిత్రులు**

**గమనిక :**

1. సమావేశ స్థలంలో ఆహ్వాన కేంద్రం. తేది 20-9-2008 ఉదయం 10-00 గం॥ల నుండి పనిచేయును.
2. తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణమండపం, రేడియో

స్టేషన్ వెనుక, విజయవాడ రైల్వేస్టేషన్‌కు 3 కి.మీ., బస్టాండ్‌కు 2 కి.మీ. దూరంలో ఉంది. సిటి బస్టాండ్, 2వ ఫ్లాట్‌ఫారం నుండి బందరురోడ్డు వైపు వెళ్ళే అన్ని బస్సులు, రైల్వేస్టేషన్ నుండి కూడ బందరురోడ్డు వైపు వెళ్ళే బస్సులు.

3. కళ్యాణమండపం నందు వసతి ది.20-9-2008 ఉదయం10-00 గంటల నుండి ది.21-9-2008 రాత్రి 11-00 గంటల వరకు ఏర్పాటు చేయడమైనది.

4. వసతి మరియు ప్రత్యేకంగా హోటల్ రూమ్ కావలసినవారు ఈ క్రింది వారిని సంప్రదించవలెను.

మాస్టర్ సి.వి.వి. భృక్తరహిత తారక రాజయోగ ట్రస్ట్, విజయవాడ

1) లింగిపిల్లి రామారావు - 94407 64740
2) యం. చంద్రశేఖర శాస్త్రి - 99498 05566
3) రవిలిశెట్టి వెంకటేశ్వరరావు - 94415 82561
4) వై.ఆర్. ప్రసాదరావు - 97057 85648
5) లింగిపిల్లి రామకృష్ణ - 98481 14500
6) కడిమి బ్రహ్మన్న - 94402 30440

5. ఈ సమావేశంలో ప్రసంగించదలచిన సాధకులు, యోగ విషయం, ప్రసంగ కాలం తదితర వివరములు ఆగస్టు 30వ తేదీలోగా, భృక్తరహిత తారక రాజయోగా ట్రస్ట్, విజయవాడ వారికి లిఖిత పూర్వకముగా పంపిన యెడల కార్యక్రమ అనుకూలతను బట్టి సమయం కేటాయించబడును.



C.V.V. (August'08).p65 Shreesai Graphics First Proof 20

**ప్రోగ్రామ్ : 20.9.08 శనివారం**

| | |
|---|---|
| ఉ॥ 10.00 | సభ్యత్వ నమోదు |
| మ॥ 12.00 - 12.15 | మెరిడియన్ ప్రాక్టీస్ |
| 12.30 - 1.15 | సీనియర్ సాధకుల ప్రసంగాలు |
| 1.15 - 3.00 | భోజన విరామం |
| 3.00 - 5.30 | ప్రత్యేక సాధన |
| సా॥ 6.00 - 6.45 | జనరల్ ప్రాక్టీస్ |
| 7.00 - 8.00 | ప్రత్యేక సాధన |
| రా॥ 8.00 - 10.00 | భోజనం |

**21.9.08 ఆదివారం**

| | |
|---|---|
| ఉ॥ 6.00 - 6.45 | జనరల్ ప్రాక్టీస్ |
| 8.00 - 11.00 | ప్రత్యేక సాధన |
| 11.15 - 11.45 | సీనియర్ సాధకుల ప్రసంగాలు |
| మ॥ 12.00 - 12.30 | మెరిడియన్ ప్రాక్టీస్ |
| 12.30 - 1.15 | సీనియర్ సాధకుల ప్రసంగాలు |
| 1.15 - 3.00 | భోజన విరామం |
| 3.00 - 5.00 | ప్రత్యేక సాధన |
| సా॥ 6.00 - 6.45 | జనరల్ ప్రాక్టీస్ |
| 7.00 - 8.00 | ప్రత్యేక సాధన |
| రా॥ 8.00 | శాంతి |
| రా॥ 8.00 | భోజనం |

**నూతనముగా యోగా జర్నలు శాశ్వత సభ్యత్వము పొందినవారు :**

**శ్రీ ముచ్చర్ల వెంకట గురువులు, పిడుగురాళ్ళ.**